manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 218 | బుధవారం | 05.02.2025



# కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

ఎన్నికల కోడ్ ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా అనుసరించాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా ర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వరంగల్‌ఖమ్మంనల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల సంఘం ప్రకటించిందని, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ను ఈ నెల 3న విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు ఫిబ్రవరి 3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న పరిశీలన, 13లోపు ఉపసంహారణ గడువు ఉంటుందని, 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేందుకు జిల్లా నోడల్ అధికారులను నియమించినట్లు వివరించారు. అలాగే అన్ని పార్టీల ప్రచారాలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు సంబంధించి అనుమతులు ఎన్‌వోసీ తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రచార సమావేశాల్లో ధ్వని నియంత్రణకు సంబంధించిన నియమనిబంధనల ప్రకారం 45 డెసిబుల్స్ కంటే ఎక్కువ శబ్దం చేయరాదని, హారన్ వంటి స్పీకర్లను ఉపయోగించరాదని, ఆలయాలు, ప్రార్థనా మందిరాలు, మసీదులు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పెద్ద లౌడ్ స్పీకర్లు వినియోగించరాదని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెల్లింపు వార్తల నివారణకు ప్రత్యేకంగా జిల్లా మీడియా ధృవీకరణ & పర్యవేక్షణ కమిటీ ఎంసీఎంసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, స్వేచ్ఛగా సాగేందుకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎఫ్ఎస్టీ, ఎంసీసీ, స్పెషల్ వీడియో బృందాలను నియమించామని, వీటి పర్యవేక్షణ బాధ్యత సంబంధిత తహసీల్దార్లదని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, సిబ్బంది, రాజకీయ పార్టీ ప్రతినిధులుగా కాంగ్రెస్ ప్రతినిధి బి.భాస్కర్, సీపీఎం ప్రతినిధి జోగు ప్రకాష్, బీఆర్ఎస్ ప్రతినిధి రావెల రవి, టీడీపీ ప్రతినిధి అజయ్ కుమార్, బీజేపీ ప్రతినిధి ఏ.విజయ్ భాస్కర్, బీఎస్పీ ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి 3

పల్లికి మద్దతు ధర రూ.10 వేలు ఇవ్వాలి 2

# క్యాన్సర్‌పై పోరాడుదాం..

## సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్



జనగామ, మన చౌరాస్తా : క్యాన్సర్ ఎవరి వ్యక్తిగతం కాదని, దానిని ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ అన్నారు. మంగళవారం ప్రపంచ క్యాన్సర్ డే సందర్భంగా లీగల్ సర్వీసెస్ అథారిటీ జనగామ ఆధ్వర్యం లో మాత శిశు ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ జడ్జి విక్రమ్  ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్ దినోత్సవం ముఖ్య ఉద్దేశాలు, నివారణ మార్గాలను, ఆరోగ్యకర జీవన శైలి అనుసరించడం మంచి ఆహారం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం, కాలుష్య పరిసరాలను నివారించడం, కాన్సర్ రోగులకు మానసిక, ఆర్థిక, సామాజిక మద్దతు అవసరం, వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు ధైర్యం ఇవ్వాలని తెలియజేశారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కె.మల్లిఖార్జున్ రావు మాట్లాడుతూ కాన్సర్ యొక్క ముఖ్య లక్షణాలు అయిన శరీరంలో ఏదైనా భాగంలో గడ్డలు కనిపించటం, శరీర బరువు ఆకస్మికంగా తగ్గడం, అసాధారణ రక్త స్రావం, ఇతర లక్షణాలను వివరించారు. మహిళలలో గర్భాశయ కాన్సర్లను ప్రత్యేక పరీక్షలను జరిపి గుర్తిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ డి.గోపాల్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ జీపీహెచ్, మెడికల్ సూపరింటెండెంట్ ఎంసీహెచ్, ప్రోగ్రాం ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.





General News



## పహాణీ డిజిటలైజేషన్ ప్రక్రియను

# సజావుగా నిర్వహించాలి

**కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** భూరికార్డుల పహాణీ డిజిటలైజేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రోజూవారీ భూరికార్డులకు సంబంధించిన పహాణీల డిజిటలైజేషన్ విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా వేగవంతం చేయాలని, సమగ్రంగా సరైన విధంగా డిజిటైజ్ చేయాలని ఆదేశించారు. అనంతరం అదే మండలంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించి, పరిశీలించారు. ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీలకు సంబంధించిన రెండవ అనుబంధ ఓటరు జాబితాలో నమోదైన, నమోదు కాని ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు వంటి వాటిని ఎలాంటి తప్పులు దొర్లకుండా సక్రమంగా ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో తగిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మోసిన్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పల్లికి మద్దతు ధర రూ.10 వేలు ఇవ్వాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్**



**జనగామ, మన చౌరాస్తా :** పల్లికి పంట క్వింటాలకు పది వేల రూపాయలు మద్దతు ధర ఇచ్చి మార్క్ ఫెడ్ సెంటర్ ప్రారంభించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. అనంతరం పట్టణ కార్యదర్శి మంగ భీరయ్య అధ్యక్షత వహించగా భూక్యా చందు నాయక్ మాట్లాడుతూ జిల్లాలో వేరుశనగ పంట అధికంగా సాగుతున్నందున అన్ని వ్యవసాయ మార్కెట్లలో వ్యాపారులు సిండికేట్ అయ్యి వేరుశనగ పండించిన రైతులకు మద్దతు ధర రాకుండా చూస్తున్నారని ఆరోపించారు. క్వింటాలు విత్తనాలు 12 నుంచి 14 వేల రూపాయలు అమ్మిన వ్యాపారులు చివరికి పంట చేతికి వచ్చేసరికి క్వింటాలకు 5 వేల నుంచి 6500 లోపే కొనుగోలు చేస్తున్నారని, నేటికి జిల్లాలో సుమారు 1500 బస్తాల వేరుశనగను ప్రైవేటుగా కొనుగోలు చేయడం వల్ల రైతులు భారీ ఎత్తున నష్టపోయారని అన్నారు. మద్దతు ధర 7200 ఉన్నా కూడా జిల్లాలో ఎక్కడ కూడా మద్దతు ధర అమలు కావడం లేదని తక్షణమే జిల్లా మార్కెటింగ్ అధికారులు జోక్యం చేసుకొని కనీసం మద్దతు ధర 7200 రూపాయలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామావత్ మీట్యా నాయక్ , గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి అజ్మీర సురేష్ నాయక్, సంఘం నాయకులు కర్రే రాములు రైతులు ఉన్నారు.

## బీఎంఎస్ నల్లగొండ జిల్లా నూతన కమిటీ



**నల్లగొండ, మన చౌరాస్తా :** భారతీయ మజ్దూర్ సంఘ్ ( బీఎంఎస్) నల్లగొండ జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షుడిగా కుర్మిళ్ల యాదగిరి, కార్యదర్శిగా అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, హరీష్, వెంకటేశ్వర్లు, రాజీవ్, సంయుక్త కార్యదర్శులుగా వెంకటేష్ నాయక్, లింగాల వెంకన్న, మురళీ ధర్ రెడ్డి, మండల మహేష్, యాదయ్య, కోశాధికారిగా వెంకట్ ను నియమించారు. ఈ సందర్భంగా బిఎంఎస్ తెలంగాణ రాష్ట్ర సంఘటన మంత్రి రామ్మోహన్ జీ మాట్లాడుతూ జాతీయత భావం కలిగిన దేశంలో అతి పెద్ద ట్రేడ్ యూనియన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అని తెలిపారు. కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం బిఎంఎస్ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ అనుబంధ సంస్థలు డీఎంఆర్కెఎస్, మెడికల్ ,సేల్స్ రిప్రజెంటేటీవ్ అసోసియేషన్, పోస్టల్, ఆటో యూనియన్, ప్రైవేట్ పాఠశాలల డ్రైవర్స్ అసోసియేషన్, మెడికల్ కాలేజ్ ఒప్పంద ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## కుక్కల దాడిలో 25 గొర్రెల మృతి

**పాలకుర్తి, మన చౌరాస్తా :** కుక్కల దాడిలో 25 గొర్రెలు మృతి చెందిన సంఘటన జనగామ జిల్లా పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అశోక్ రోజు మాదిరిగానే వారి స్వగృహం వద్ద దొడ్డిలో గొర్రెలను ఉంచారు. తెల్లవారుజామున కుక్కలు మందపై దాడి చేసి 25 గొర్రెలను చంపేశాయి. అశోక్ దొడ్డి శుభ్రం చేయడానికి వెళ్లి కుక్కలు చేసిన విధ్వంసం చూసి బోరున విలపించారు. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు మూడున్నర లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వపరంగా ఆదుకోవాలని అశోక్ తెలిపారు. అటు కుక్కల దాడితో గ్రామంలోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



## స్పెషల్ ఆఫీసర్ హోదాలో తొలిసమావేశం

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మున్సిపాలిటీ పాలకమండలి గడువు ముగియడం తో స్పెషల్ ఆఫీసర్ పాలనలో మొదటిసారిగా సిద్దిపేట అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ సమావేశాన్ని స్పెషల్ ఆఫీసర్ హోదాలో ఏర్పాటు చేశాడు. పలు అంశాలపై అధికారులతో చర్చించారు వాటర్ సప్లై, ఇంటి పన్నులు, లైసెన్సులు, నీటి పన్నులు గురించి తెలుసుకొని 100% వసూలు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎస్. నాగేందర్, ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ, వార్డ్ ఆఫీసర్లు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

Local News



# స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

**బచ్చన్నపేట, మన చౌరాస్తా:** జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బచ్చన్నపేట పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ లు జనగామ బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తాళ్ల సురేష్ రెడ్డి, నాయకులు ధర్మపురి శ్రీనివాస్, తుంగ సతీష్ సన్నహాక సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, నాయకుడు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పందిపెల్లి సిద్ధిరామిరెడ్డి, జిల్లెల్ల మహేందర్ రెడ్డి, ఈదులకంటి ప్రతాప్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ షబ్బీర్ అహ్మద్,బొమ్మెనా సందీప్ గౌడ్, బోడిగం గోవర్ధన్ రెడ్డి, కైసర్, కవ్వం కరుణాకర్ రెడ్డి, కామెడీ శ్రీనివాస్ రెడ్డి, కక్కర్ల విజయ్ గౌడ్,బండ నరేష్ గౌడ్,వల్లాద్రి జితేందర్ రెడ్డి, మచ్చ సతీష్ కుమార్, లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సుబ్బురు కిషన్, కొత్తపల్లి శ్రీనివాస్,ఉ



ప్పాలోజు నరసింహ చారి, వడ్డేపల్లి యకం రెడ్డి,నర్సింగ శివ,కామిడి దిలీప్ రెడ్డి, తప్పట్ల వినోద్ కుమార్, కర్రే సురేష్ , గర్నపెల్లి మల్లయ్య , గంగరబోయిన ఉప్పలయ్య, కుక్కుడాల పుల్లయ్య,ఎద్దు సత్యకుమార్, ఎద్దు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను

www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812




## 'బాలయేసు' ప్రిన్సిపాల్ దిష్టి బొమ్మ దహనం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** దేవురుప్పుల మండల కేంద్రంలోని బాలయేసూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులపై దుష్ప్రచారం మానుకోవాలని డిమాండ్ చేస్తూ ఆయన తీరును నిరసిస్తూ బచ్చనపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి కృష్ణ మాట్లాడుతూ బాలయేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యా హక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. పేద విద్యార్థుల నుంచి ఇష్టాను సారంగా ఫీజులు వసూలు చేస్తున్నా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా స్కూల్ యాజమాన్యం తో కొమ్మక్కై అయ్యారని ఆరోపించారు. రెండు నెలల కింద స్కూల్ బస్సు కింద ఓ విద్యార్థి చనిపోతే డబ్బులు ఇస్తే ఎవ్వరూ ఏమీ చెయ్యరు అనే అహంకారంతో ప్రిన్సిపాల్ ఉన్నాడన్నారు. విద్యార్థుల తల్లదండ్రులతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఉన్నారు.



## బీటీ రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం

**తరిగొప్పుల, మన చౌరాస్తా :** మండలం కేంద్రం నుంచి అంకుశపూర్ వరకు బీటి రోడ్డు మారమ్మతు పనులు ప్రారంభించినందున జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరికి మండల యువ నాయకులు బైకాని బాలరాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. అంకుషాపూర్ గ్రామ ప్రజల కల నెరవేరింది అని సంతోష వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటాదని, అదేవిధంగా అంకుషాపూర్ ప్రజలకు అండగా ఉండి అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల్ మైనార్టీ అధ్యక్షుడు యాకుబ్, మండల్ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, గ్రామ అధ్యక్షులు యాదయ్య, ఉపాధ్యక్షులు విద్యాసాగర్, శ్రీనివాస్, మల్లేష్, శ్రీనివాస్, మల్లేష్, కొమురల్లి, సదానందం, మహేందర్, అబ్బీ యాకుబ్,ఐలయ్య, రాజేష్, కిరణ్, అనిల్, మలిరెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.





## గ్లామర్ డాల్
# పూజిత

2016లో నాగార్జున ఊపిరి సినిమాతో కెరీర్ ప్రారంభించింది పూజిత పొన్నాడ. ఈ అమ్మడు తన అందంతో ఆకట్టుకుంది. ఆ తర్వాత నాగచైతన్య హీరోగా నటించిన ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది ఈ అందాల భామ. అయితే ఈ రెండు సినిమాల ద్వారా పూజితకు అంతగా గుర్తింపు దక్కలేదు. అయితే పూజితకు బాగా గుర్తింపు తీసుకొచ్చిన సినిమా ఏదంటే రంగస్థలం అని చెప్పకోవచ్చు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి ప్రియురాలు పద్మ పాత్రలో ఆమె అభినయం అందరినీ ఆకట్టుకుంది. సినిమాలో ఆమె కనిపించేది కొంతసేపే అయినా కూడా తన అభినయంతో ఆకట్టుకుంది. ఆతర్వాత ఈ చిన్నదని వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. ఆ తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ తదితర సినిమాల్లో నటించింది పూజిత. అలాగే రవితేజ రావణాసుర సినిమాల్లో మరో కీలక పాత్ర పోషించింది. అయితే ఎందుకోకానీ ఈ ముద్దుగుమ్మ క్రేజ్ మాత్రం రావడం లేదు.ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటిస్తోన్న హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కూడా కనిపించనుందని తెలుస్తోంది. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. ఇక సోషల్ మీడియాలో ఈ  చిన్నది షేర్ చేసే ఫోటోలు కుర్రాళ్లను కవ్విస్తున్నాయి. తన గ్లామర్ ఫోటోలతో అభిమానులను ఆకర్షిస్తుంది. ఈ ఫోటోలో ఏ ఎంతో వయ్యారంగా ఫోజులిచ్చింది.